దళితులు, మైనార్టీలపై దాడులకు నిరసనగా

నేడు కాకినాడలో రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో రోజురోజుకీ పెరుగుతున్న దళితులు మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా గురువారం ఉదయం 10:30 గంటలకు స్థానిక సాంబమూర్తి నగర్ పొన్నమండ రామచంద్ర రావు భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరగనుందని దీనికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు వివిధ దళిత సంఘాల ప్రజాసంఘాల నాయకులు హాజరవుతారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో ఎప్పుడూ లేనంతగా దళితులపై మైనార్టీలపై దాడులు, హత్యలు పెరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. దీనికి నిరసనగా ఈనెల 11న చలో విజయవాడ పిలుపునిస్తున్నామని, దీన్ని జయప్రదం చేయడం కోసం నేడు జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని వర్గాల వారు హాజరు కావాలని మధు పిలుపునిచ్చారు.

విద్యారంగానికి సీఎం అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కాకినాడ : విద్య, వైద్యం, గృహ నిర్మాణాలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జగన్నాథపురం యాళ్ళ వారిగరువులోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉన్నత పాఠశాలలో రూ.2.93 కోట్ల ఖర్చుతో మనబడి నాడు- నేడులో ప్రతిపాదించిన అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే ద్వారంపూడి బుధవారం శంకుస్థాపన చేశారు. కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి కుమార్, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, వైయస్సార్సీపీ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే ద్వారంపూడి విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే దృక్పథంతో నాడు నేడు పథకం ద్వారా ముఖ్యమంత్రి కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వెలమల మల్లేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కొప్పనాతి సత్యనారాయణ, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకట్రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్దినీడి సుజాత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిరెడ్డి సుబ్బారావు, సుంకర విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

వరి కోత మిషన్ పంపిణీ

విశాలాంధ్ర - బిక్కవోలు : బలబద్రపురం గ్రామంలో రైతులకు వ్యవసాయ వరి కోత మిషన్‌ను అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి సత్య శ్రీనివాస్ గ్రూపు రైతులకు రూ.25 లక్షల విలువచేసే వరి కోత మిషన్‌ను అందించినట్టు తెలిపారు. దీనికి 8 లక్షల 80 వేల రూపాయల సబ్సిడీ లభిస్తుందన్నారు. డిసిసిబి బ్యాంకు 12 లక్షల 50 వేల రూపాయలు లోను రూపంలోనూ డిపాజిట్ రూపంలో రైతులు 3 లక్షల 70 వేల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నల్లమిల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ బుంగ రామారావు, ఫైనాన్స్ సత్తిబాబు, నల్లమిల్లి రాము, ఎల్ల బుచ్చిలింగం, కాంట్రాక్టర్ చంటి, సాయి సత్య శ్రీనివాస్ గ్రూపు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికే వైఎస్సార్ ఆసరా

విశాలాంధ్ర - సీతానగరం : మహిళల ఆర్థికాభివృద్ధికే వైఎస్సార్ ఆసరా, అమ్మఒడి, చేయూత వంటి సంక్షేమ పథకాలు అని రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వైఎస్సార్ ఆసరా పంపిణీ భారీ బహిరంగ సభ జరిగింది. దీనికి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.దీనిలో భాగంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాల అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, వారికి సమాజంలో ఒక గౌరవ స్థానం కల్పించడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 1629 డ్వాక్రా గ్రూపులు ఉండగా 16290 సభ్యులకు గాను మూడవ విడత ఆసరా క్రింద 13 కోట్ల 94 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిడిఆర్ డి సుభాషిణి, ఎంపీపీ జ్యోత్స్న, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు డాక్టర్ బాబు, కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ హరిబాబు, ఏరియా కొర్డినేటర్ జనార్దన్, ఏపిఎమ్ మహాలక్ష్మి, సర్పంచ్ ముత్యాలు, మొదలగు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగన్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి

విశాలాంధ్ర-దేవరపల్లి: జగనన్న పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. దేవరపల్లి ఆయన క్యాంపు కార్యాలయంలో మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం నువ్వే పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఎన్నికల వాగ్దానాలలో 98% అమలు జరిపామని పేర్కొన్నారు. ఏప్రిల్ 7వ తేదీ నుండి 14 రోజులు పాటు మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గన్నమని జనార్దన రావు, మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ఒక అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - సామర్లకోట : గత 15 సంవత్సరాలుగా శాసనసభ్యుడుగా అయ్యేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ అవకాశం రాలేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవకాశం కల్పిస్తున్నారని, గత నాలుగు సంవత్సరాలుగా పెద్దాపురం నియో జకవర్గంలో సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలిస్తూ, ప్రజలతో మమేకమై ప్రజలకు దగ్గరగా ఉంటున్నానని, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి గడపకు వెళ్ళడం జరుగుతుందని, ప్రజల కోసం పనిచేస్తున్న నాకు పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యుడిగా ప్రజలు ఒక అవకాశం కల్పించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. పూర్ణ కళ్యాణమండపంలో వైయస్సార్ ఆసరా పథకానికి సంబంధించి మహిళా సంఘాల సమావేశంలో దవులూరు దొరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామర్లకోటలోని స్వయం సహాయక 816 మహిళా సంఘాలకు 7960 మంది సభ్యులకు గాను రూ.5 కోట్ల 59 లక్షల 93 వేల 39 రూపాయలను జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఉబ జాన్ మోజస్, రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దవులూరు సుబ్బారావు, కౌన్సిలర్లు మెప్మా సిబ్బంది, మునిసిపల్ అధికారులు పాల్గొనగా మహిళలు భారీగా పాల్గొన్నారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు.

మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై

14 నుంచి ప్రచార ఆందోళన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మతోన్మాద, రాజ్యాంగ, లౌకిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14 నుండి 30 వరకు తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రచార ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శిలు తాటిపాక మధు, టి అరుణ్ పిలుపునిచ్చారు. సిపిఐ సిపిఎం సంయుక్త సమావేశం రాజమండ్రి సిపిఐ కార్యాలయంలో జరిగింది. ముందుగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ సూచనలతో మోదీ పరిపాలన చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసి అఖండ హిందూ భారత్ పిలుపుని అమలు చేయాలనుకుంటున్నారని, భారతదేశం భిన్న జాతులు భిన్న సంస్కృతులు భిన్న భాషలుగల దేశమని, అటువంటి భారతదేశాన్ని నరేంద్ర మోడీ హిందూ దేశంగా మార్చాలని కుట్ర చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు పోరాటం 700 రోజులు పై పడినా ఇప్పటికీ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరు మెదపడం లేదన్నారు. ఈనెల 28న రాజ మండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. దీనికి సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కోండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు, సీపీఎం కార్యదర్శి బి. పవన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు లోవ, ఎం. సుందర్ బాబు, జువ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కరిగిపోయిన గుల్లమెట్ట

-220 ఎకరాల నుంచి 30 ఎకరాలకు చేరిన మెట్ట
- అడ్డుఅదుపూలేకుండా తవ్వకాలు
-పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో సూరంపాలెం గ్రామ పంచాయతీ రామేశంపేట గుల్లమెట్ట రాష్ట్రంలో తెలియని వారు ఎవరూ ఉండరు. ఎందుకంటే గుల్లమెట్ట రాజకీయ పార్టీ నేతలకు సిరులు కురిపిస్తుంది. ప్రతీ ఒక్క రాజకీయ నేత కన్ను ఈ మెట్టపై పడింది. ముఖ్యంగా ప్రస్తుత ప్రభుత్వంలో పెద్దల కనుసన్నలలో స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతో యదేచ్ఛగా క్వారీ తవ్వకాలు నిర్వహిస్తున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ళకు తలొగ్గి చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమతవ్వకాలు జరుగుతున్నప్పటికీ దరిదాపుల్లో అధికారులు వెళ్ళే ప్రయత్నం చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారుల దగ్గర నామ మాత్ర అనుమతులు తీసుకొని అనుమతులకు, అక్కడ సాగుతున్న పనులకు పొంతన లేకుండా అక్రమంగా క్వారీ కొండలు తరలిపోతున్నాయి. దీంతో కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనం అక్రమార్కుల పాలవుతోంది. సుమారు 220 ఎకరాల గుల్లమెట్ట ఇప్పటికే 170 ఎకరాలు అధికార పార్టీ ఆవిరి చేసింది. ఇ 50 ఎకరాలు మాత్రమే ఉంది. అధికార పార్టీ అండదండలతో మెట్టలో సుమారు 10 నుండి 15 మంది అనుమతులు పొంది కొందరు, ఎలాంటి అనుమతులు పొందకుండా కొందరు, రాత్రింబవళ్ళు వందలాది లారీలతో మెట్ట గ్రావెల్ తరలిస్తున్నారు. జగనన్న కాలనీలు లెవిలింగ్ కోసం అని చెబుతూ అ ముసుగులో అక్రమ మైనింగ్ వ్యాపారం నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి మైనింగ్ సక్రమంగా సాగేటట్లు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

స్ఫూర్తి ప్రదాత జగ్జీవన్ రామ్

విశాలాంధ్ర - అమలాపురం : పీడిత ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన బాబూ జగ్జీవన్ రామ్ దేశం గర్వించదగ్గ నాయకుడని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కొనియాడారు. బుధవారం అమలాపురం గడియారస్తంభం సెంటర్‌లో భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పినిపే విశ్వరూప్ పుష్పాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - గొల్లప్రోలు రూరల్ : మహిళల ఆర్థికాభివృద్ధికి ఆసరా పథకం తోడ్పడుతుందని ఎమ్మెల్యే పెండెం దొరబాబు పేర్కొన్నారు. గొల్లప్రోలు మండలంలోని 10 గ్రామాలకు చెందిన మహిళలకు మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం గొల్లప్రోలు పట్టణంలోని స్థానిక వీరభద్ర ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దొరబాబు ముఖ్య నాయకులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ వరుసగా మూడోసారి ఆసరా కింద చెక్కులు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం తాటిపర్తి ఉపసర్పంచ్ దాసం వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుపేదల పక్షపాతి అని, కులం, మతం, ప్రాంత భేదాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందుతున్నాయని తెలిపారు. గొల్లప్రోలు మండలంలోని 956 డ్వాక్రా సంఘాలకుగాను రూ.6,36,09,502లు మంజూరు చేసినట్టు జడ్పీటీసీ లోవరాజు మీడియాకు తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళలు, వైఎస్సార్సీపీ శ్రేణులు కలిసి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల వైఎస్సార్సీపీ శ్రేణులు, మండలానికి చెందిన 10 గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కులాలకు అతీతంగా జోగయ్య పుట్టినరోజు వేడుకలు



విశాలాంధ్ర - అమలాపురం : కాపు సంక్షేమ సేన రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు బసవా చినబాబు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు చేగొండి హరిరామజోగయ్య 86వ పుట్టినరోజు వేడుకలు కూనవరం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకులు డిఎంఆర్ శేఖర్, అతిథులుగా అయితాబత్తుల ఉమామహేశ్వరరావు విచ్చేశారు. కేక్ కటింగ్ అనంతరం, బడుగు బలహీన, దళిత వర్గాలకు చెందిన రైతులకు శాలువా కప్పి, దుస్తులు పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పోలిశెట్టి బాబులు వ్యవహరించ నాయకులు లింగోలు పండు, ఆర్డిఎస్ ప్రసాద్, పోతు కాశీ, రంకిరెడ్డి అబ్బులు, నాగ మానస, తిక్కా సరస్వతితో పాటు వివిధ విభాగాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాణిజ్య విభాగం అధ్యక్షులుగా కొత్త గుండు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన మండల వైఎస్ఆర్ సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులుగా సీనియర్ నాయకులు కొత్త గుండు సూర్యనారాయణమూర్తిని నియమించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సిఫార్సు మేరకు పార్టీ అనుబంధ సంస్థ అధ్యక్షులు ఈ నియామకం చేశారు. పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా సూర్యనారా యణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. మండలం వైసిపి కన్వీనర్ నల్ల నరసింహమూర్తి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సంసాని నాగేశ్వర రావు, డెల్టా చైర్మన్ ఏడిద చక్రపాణిరావు, జెడ్పీటీసీ నేల కిషోర్, వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్‌లు సూర్యనారాయణమూర్తికి అభినందనలు తెలిపారు.

అరబిందో చొరవతో గ్రామాలకు కొత్త అందాలు

-మారనున్న ఏవీ నగరం, పెరుమాళ్ళపురం రూపురేఖలు
-ప్లాస్టిక్, ఘనవ్యర్థాల సేకరణకు ప్రతి ఇంటికీ నగదు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర - తొండంగి : కాకినాడ జిల్లా తొండంగి మండలంలోని సెజ్ పరిధిలోని పెరుమాళ్ల పురం, ఏవీ నగరం పంచాయతీ గ్రామాల్లో ఘనవ్యర్థాల నిర్మూలన, పరిశుభ్రత నిర్వహణ కోసం అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఒక బృహత్ కార్యక్రమాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన నిధులను, వస్తుసామాగ్రిని, సిబ్బందిని ఫౌండేషన్ స్వయంగా సమకూర్చుతోంది. ఈ కార్యక్రమం కోసం ఫౌండేషన్ ఇప్పటికే రెండు గ్రామాల పరిధిలో ముందుగా గుర్తించిన 40 చెత్త దిబ్బలను శుభ్రం చేసింది. అక్కడ మళ్లీ చెత్త మేట వేయకుండా కుండీలను అమర్చారు. ప్రతిరోజూ ఈ గ్రామాల్లో చెత్త తరలించడానికి ఏవీ నగరానికి ఒక ట్రాక్టర్ ను డ్రైవర్‌ను, మూడు ట్రైసైకిల్స్‌ను, ఒక సూపర్ వైజర్‌ను ఐదుగురు గ్రీన్ అంబాసిడర్స్‌ను పంచాయతీకి ఫౌండేషన్ సమకూర్చింది. పెరుమాళ్ళపురంలో చెత్త తరలింపు ట్రాక్టర్‌కు డ్రైవర్‌ను నియమించడంతో పాటు నాలుగు ట్రై సైకిల్స్, ఒక సూపర్ సూపెర్వైజర్, ఆరుగురు గ్రీన్ అంబాసిడర్స్‌ను సమకూర్చింది. నిర్వహణ ఖర్చులు, సిబ్బంది వ్యయం అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఏడాది పాటు భరిస్తుంది. తర్వాత ఏడాది నుంచి స్థానిక స్వయం సహాయక గ్రూప్‌లు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమ నిర్వహణను కొనసాగిస్తుంది. తడి పొడి చెత్త సేకరించడానికి నీలం మరియు ఆకుపచ్చ డబ్బాలను ప్రతి ఇంటికి ఫౌండేషన్ అందజేస్తుంది. పెరుమాళ్లపురం, తొండంగి గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని అరబిందో ఫార్మా లిమిటెడ్, ఎన్విరాన్మెంట్, హెల్త్, అండ్ సేఫ్టీ అడ్వైజర్ జెవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రతిఇంటి నుంచి గ్రీన్ అంబాసిడర్స్ సేకరించి నగదును ప్రోత్సాహకంగా చెల్లిస్తారని ఆయన చెప్పారు. ఏవి నగరం, పెరుమాళ్ళ పురం గ్రామాలు, చుట్టుపక్కల గ్రామాలూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఉండాలని పల్లెలు పరిశుభ్రంగా ఉండాలని దానికి అరబిందో సహకరిస్తుందని అన్నారు. తుని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొయ్య మురళి మాట్లాడుతూ ఏవి నగరం గ్రామానికి మంచినీరు, విద్య, వైద్య అవసరాలకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఎంతగానో సహకరించిందని ఇప్పుడు గ్రామం పరిశుభ్రంగా ఉండాలని ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉండాలని ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ నిత్యానందరెడ్డికి ధన్యవాదాలు తెలియచేసారు. కే పెరుమాళ్ళ పురం వైస్ సర్పంచ్ పిరమళ్ళ లోవరాజు మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలుగా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఉండాలని అరబిందో చేస్తున్న సహాయానికి గ్రామా ప్రజలతరుపున అభినందించారు. పై కార్యక్రమాలలో కేసెజ్ ప్రాజెక్ట్ హెడ్ సీతారామయ్య, యనమల సూర్యారావు, ఎంపీటీసీ అంబుజాల అప్పలరాజు వైస్ సర్పంచ్, కె.పెరుమాళ్ళపురం, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో అబ్బులు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - ఆలమూరు : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు ఆరోగ్యం, ఆత్మరక్షణపై అవగాహన కలిగిస్తున్న టైక్వాండో మాస్టర్ టి. అబ్బులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభినందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కొత్తపేట నియోజకవర్గం ఆలమూరులో ఆగి అబ్బులు వద్ద శిక్షణ పొందిన విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు పొందిన టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఆరోగ్యానికి, ఆత్మ రక్షణకే కాకుండా క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచి మన రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ నార్గని చంద్రకుమార్, తాతపూడి సందీప్ కిరణ్, మెరిపి సత్య కాంత్, ఖండవల్లి సత్యనారాయణ, టైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై విచారణ

విశాలాంధ్ర - మామిడికుదురు : జీవన భృతి కోల్పోతున్నామంటూ మత్స్యకారులు సొసైటీల అధ్యక్షులు సోమవారం కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారులు పాశర్లపూడి రైల్వే బ్రిడ్జి నిర్మాణం వద్ద పనులను బుధవారం పరిశీలించారు. జిల్లా మత్స్యశాఖ అధికారి షేక్ లాల్ మహమ్మద్ రైల్వే నిర్మాణ పనులు పరిశీలించి రైల్వే నిర్మాణ ప్రాజెక్టు అధికారులతో చర్చించారు. మత్స్యకారుల సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. నిర్మాణ పనుల వద్ద జరుగుతున్న పనులకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను అందజేస్తామని మత్స్యశాఖ అధికారి షేక్ లాల్ మహమ్మద్ తెలిపారు.

Hon'ble Vth Small Causes Court Before the Motor Accident Claims Tribunal at Chennai

MCOP No. 3310 /2021

Ravilla Chandramouli ...Petitioner

V/s

1. Koppula Lakshmi @ Koppula Laxmi
2. The Oriental Insurance, Co, Ltd ..Respondents

Notice to Respondants

Koppula Lakshmi @ Koppula Laxmi w/o. Chinna Venkanna Srinivas, No.13-251, Venkatagiri street, Pidimgiyyi post, Rajahmundry, East Godavari Dist, A.P-533101

Take notice that the above case is posted to 08.06.2023 at 10.30 am Before the Hon'ble V Judge of Small causes Court, Chennai, for your appearance, in person or through pleader, without fail or otherwise the matter will be decided In your absence.

C.HEMANT RAO
ADVOCATE,
Counsel for the Petitioner, Chennai

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

అరసం జిల్లా అధ్యక్షుడిగా పడాల వీరభద్రరావు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తూర్పు గోదావరి జిల్లా శాఖ ప్రథమ మహాసభ ఆదివారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా నూతన తూర్పుగోదావరి జిల్లా శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కర్రి రామారెడ్డి, అధ్యక్షులుగా పడాల వీరభద్ర రావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ తరపట్ల సత్యనారాయణ (అక్కు), డాక్టర్ జనపాల కాశేశ్వరరావు (జి.ఎస్.ఎల్), ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఆర్.పృథ్వి, కార్యదర్శులుగా డా.బి హెచ్.వి.రమాదేవి, డా. పెను మాకుల భాస్కరరావు, కార్యవర్గ సభ్యులుగా డా.పి.వి.బి.సంజీవరావు, యడ్లపల్లి సూర్యకుమారి, మల్లెమొగ్గల గోపాలరావు, పి. ఎస్. రవికాంత్, బూడిద వీర్రాజు, మాదేటి రవిప్రకాష్, ధర్మాలకోట వేంకటేశ్వరరావు, ముప్పన కుమారస్వామి, వి. ఎస్. ఆర్. ఎస్. సోమయాజులు, డా.బేతా శారదా దేవి ఎన్నికయ్యారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ సభికుల హర్షధ్వానాల మధ్య నూతన కార్యవర్గాన్ని సభలో ప్రకటించారు.

వైఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులుగా వేణు

విశాలాంధ్ర - గోపాలపురం : తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులుగా మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన సాలి వేణుని నియమించినట్లు ఫౌండేషన్ ఛైర్మెన్ అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయులతో సాలి వేణు మాట్లాడుతూ తన నియామక పత్రాలను పాత్రికేయులకు అందించారు. ఇచ్చిన పదవికి వన్నెతెచ్చే విధంగా పనిచేస్తానని అన్నారు. ఈ వైఎస్ఆర్ ఫౌండేషన్ ఈస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షుడుగా పేద బడుగు బలహీన ప్రజలకు విద్యా వైద్యం త్రాగు నీరు మెరుగైన విధానంలో అందించడంలో, హెల్త్ క్యాంపుల ద్వారా పేద ప్రజల అనారోగ్య విషయాలు తెలుసుకొని హెల్త్ క్యాంపుల ద్వారా అవసరమైన మందులు అందించడం ద్వారా మెరుగైన సేవలు అందిస్తానని పదవి ఇచ్చిన చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

డివి రాజు మల్టీ ఆర్గాన్స్ ఫౌండేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - కాకినాడ : డాక్టర్ డివి రాజు మల్టీ ఆర్గాన్స్ ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. 2023-25 సంవత్సరానికి ఈ కార్యవర్గానికి అధ్యక్షుడుగా డాక్టర్ కే రామ్ స్వరూప్ జవహర్, కార్యదర్శిగా డాక్టర్ బాదం బాలకృష్ణ, కోశాధికారిగా కనుమూరి రవిచంద్ర, ఫస్ట్ వైస్ చైర్మన్గా డాక్టర్ డి విజయలక్ష్మి, సెకండ్ వైస్ చైర్మన్ ఎం విశ్వేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీగా ఏఏఆర్ మోహన్ రావు, పీఆర్వోగా పాలడుగు సుబ్రహ్మణ్యంలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ అవయదానంపై గత 11ఏళ్ళుగా అవయవ దానంపైఎనలేని ప్రచారం చేస్తూ ఎందరికో ఈ సంస్థ అవయవాలు అందించి ప్రాణదానం నిలిపిందన్నారు. అటువంటి సంస్థలో తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ఆనందకరమన్నారు. నూతన కార్యవర్గం సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని కార్యదర్శి బాదం బాలకృష్ణ తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలో స్థానిక వీరభద్ర కళ్యాణ మండపంలో పట్టణ ప్రజలకు వైఎస్సార్ ఆసరా 3వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొరబాబు హాజరై అక్క చెల్లెళ్లకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నెలల వారీగా క్యాలెండర్ రూపొందించి ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం మెప్మా అధికారి భారతి మాట్లాడుతూ గొల్లప్రోలు పట్టణంలోని 378 డ్వాక్రా సంఘాలకుగాను రూ.3,18,41,000లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళలు, మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ గంద్రేటి మంగతాయారు. వైస్ చైర్ పర్సన్ తెడ్లపు అలేఖ్యారాణి, వైఎస్సార్సీపీ శ్రేణులు, పట్టణానికి చెందిన అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

డీఈవోకు సమగ్ర శిక్షణ ఉద్యోగుల వినతి పత్రం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర శిక్షణ ఉద్యోగులు వినతిపత్రం అందించారు. జిల్లా సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగుల ఫిబ్రవరి, మార్చి నెల జీతాలు వెంటనే విడుదల చేయాలని 2020 పిఆర్సి వర్తింపజేయాలని మరియు కాంట్రాక్టు ఉద్యోగులందరికీ క్రమబద్ధీకరించడంపై అధికారులకు సిఫార్సు చేయాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జరిమానా

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రవీంద్రనాథ్ బాబు ఉత్తర్వులననుసరించి కాకినాడ ట్రాఫిక్ డిఎస్పి యం వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డియస్ చైతన్య కృష్ణల స్వీయ పర్యవేక్షణలో గడచిన 15 రోజుల కాలంలో కాకినాడ ట్రాఫిక్ పోలీస్ కాకినాడ అర్బన్ పరిధి ప్రాంతాలలో మద్యం సేవించి వాహనములు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు ద్వారా పట్టుబడిన 103 మంది మద్యం సేవించిన వారి మీద కేసులు నమోదు చేసి 4వ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు కాకినాడ వారి వద్ద హాజరుపరిచిన నేపథ్యంలో వీరిలో 89 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 ం చొప్పున మొత్తం 8 లక్షల 90 వేల (8,90,000) రూపాయలను జరిమానా విధించి మిగిలిన 14 మందికి ఒక్కొక్కరికి 7 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఇటీవల కాలంలో పరీక్షలు ముగిసిన అనంతరం విద్యార్థులు, మైనర్స్ రోడ్లపై ద్విచక్రవాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతున్న పరిస్థితులలో గతంలో నమోదైన గణాంకాలు ఎక్కువగా ఏప్రిల్, మే నెలలో విద్యార్థులు ఈ విధంగా ప్రమాదాల బారినపడడం జరిగింది. ట్రిపుల్ రైడ్, ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్‌ల ఫలితంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు.. తల్లిదండ్రులు వారి పిల్లలకు మోటార్ సైకిల్స్ ఇచ్చే విషయంలో జాగ్రత్త వహిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ లేని తరుణంలో వాహనములు డ్రైవ్ చేయుటకు ఎట్టి పరిస్థితిలో అనుమతించవద్దని ట్రిపుల్ రైడ్, ఓవర్ స్పీడ్ మరియు మైనర్ డ్రైవింగ్‌లో పట్టుపడినట్లయితే మొదటగా ట్రాఫిక్ పోలీస్ కౌన్సిలింగ్ చేయడం రెండవసారి తమ పిల్లలు ట్రిపుల్ రైడ్, ఓవర్ స్పీడ్ మరియు మైనర్ డ్రైవింగ్‌లో పట్టుపడినట్లయితే ట్రాఫిక్ కేసు నమోదు చేసి పిల్లలతో పాటు తల్లిదండ్రులను కూడా కోర్టులో హాజరుపరచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ డిఎస్పి తెలియజేశారు.

బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర- తణుకు : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రామ్ అని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్115వ జయంతి సందర్భంగా బుధవారం తణుకు పట్టణంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి డా .కారుమూరి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని పలు చోట్ల అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామంలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి తానేటి వనిత పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అరుందతి పేటలో పార్క్ ప్రహరి గోడను ప్రారంభోత్సం చేశారు.అనంతరం అత్తిలి మండలం కె. సముద్రపు గట్టు గ్రామంలోని రైతులకు పవర్ ట్రిల్లర్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గం స్థాయి నాయకులు కార్యకర్తలు కారుమూరి అభిమానులు, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో:పాతూరులో అరుంధతీయ యువజనసంఘం ఆధ్వర్యంలో తాడేపల్లిచెరువువద్ద బాబూ జగజ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.



ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ఈలి నాని మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధునిగా , శాసనసభకు ఎన్నికైన పిన్నవయస్కునిగా, వరుసగా 45 ఏళ్లపాటు ఎంపిగా ఎన్నికై వివిధ మంత్రిత్వశాఖలను సమర్థవంతంగా నిర్వహించిన జగజ్జీవన్ రామ్ దేశాభివృద్ధికి విశేష కృషిచేసారని కొనియాడారు.దళిత బడుగు వర్గాల అభ్యున్నతికి అంకితమై పనిచేశారని యాలి నాని అన్నారు.ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమసుందర్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం విమానాశ్రయ భూములలో నివసిస్తున్న పేద బడుగు బలహీన గృహాలను తొలగించకుండా వారికి నీడను కల్పించిన మహనీయుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని గుర్తుచేశారు. సమావేశంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్లు కిలాడ ప్రసాద్ , మారిసెట్టి సుబ్బారావు , మాజీకౌన్సిలర్లు తాటికాయల వీరన్న , వీర్ల సత్యనారాయణ , శ్రీరాములు విజయలక్ష్మి , మార్కెట్ కమిటీ పాలకవర్గ మాజీసభ్యులు దాట్ల జగన్నాథరాజు, పాతూరు యూత్ నీలం సురేష్ , మల్లుల విజయ్ మాట్లాడారు.మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, అరుంధతీయ యువజనసంఘం నాయకులు కొడమంచిలి చంద్రరావు, కాటమరాజు , మండేల్లి రామకృష్ణ , కొల్లి ప్రసాద్ , బాదంపూడి శంకరం , కొల్లి మణికుమార్ , బబ్లూ , అల్లం బంటి తదితరులు పాల్గొన్నారు.తొలుత బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టి. నరసాపురంలో : మండలంలోని టి నరసాపురం,కేతవరం, బందంచర్ల, అప్పలరాజు గూడెం గ్రామాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. దేశ ఉప ప్రధానిగా కేంద్ర మంత్రిగా అనేక సేవలను అందించారని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసారని అన్నారు. కుల వివక్ష, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప యోధుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె జగ్గవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తనగాల వీర వెంకయ్య, రాజు పోతేపల్లి ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, సాదిమళ్ళ నాగేశ్వరరావు, బర్రె రవి బాబు, బర్రె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో: భారత దళిత జాతి ముద్దుబిడ్డ దళిత జ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు బుధవారం కుక్కునూరు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.తొలుత బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి బర్త్ డే కేక్ కటింగ్ చేసి జయంతి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుక్కునూరు పంచాయతీ మాజీ సర్పంచ్ లు వేల్పుల శ్రీనివాసరావు మడకం సుజాత నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి సత్యనారాయణ, చంద్రుగొండ కుమారస్వామి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయి సత్యనారాయణ, కొవ్వాల రమేష్,సిపిఐ నాయకులు కొన్నె లక్ష్మయ్య, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పేట ఈశ్వరయ్య,రాయి రవి, ఆర్ఎంపీ డాక్టర్ సూది పాక కొండయ్య,వెలుగుసీసీలు కొట్టేఈశ్వరయ్య, కొప్పుల కొండయ్య మండల పరిధిలోనుండి అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెంటపాడులో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు రాజ్యాంగం ద్వారా చట్టాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని దళిత దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వల్లూరు పల్లి, కే పెంటపాడు గ్రామాల్లో జరిగాయి. ఈ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దళితులపై, గిరిజనులపై సామూహిక దాడులకు పాల్పడుతున్నదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా నేటికీ దళితులు అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నారని, దళితులు మరణించాక కనీసం స్మశాన లేక పోరాటాలు చేయవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగేంద్రనాథ్, ఎం సంతోష్ రావు, సిరా శీను, బాదంపూడి సురేష్ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఉండ్రాజవరపు ప్రభాకర్ రావు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు యువత ముందుకు సాగాలని టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. టిడిపి మండల, పట్టణ, అనుబంధ కమిటీల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కొయ్యలగూడెం ఎస్‌సి కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు నెమరు వేసుకుంటూ నేటి యువత వారి అడుగుజాడలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్, పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, ఏలూరు పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు చాపల చినబాబు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ రవీంద్రనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకటరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో : దళిత వర్గాల అభ్యున్నతి కృషీవలుడు బాబూ జగ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు . మండలంలోని చేవూరు దళితవాడలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఎంపిపితో పాటు వైస్ ఎంపిపి చొప్పర్ల సునీత , నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లభనేని లక్ష్మి , వైస్ ఎంపిపి చొప్పర్ల సునీత , రాచూరి రాధాసుకన్య , నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు , దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భీమవరంటౌన్‌లో : బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు బుధవారం వైసిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని, ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మావుళ్ళమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, గంటా సుందర్ కుమార్, జంగం మాణిక్యాలరావు, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, బూరా బత్తుల రామ్మూర్తి, పెచ్చేటి ప్రసాద్, గాదిరాజు రామరాజు, నూకల కనకారావు, కట్రెడ్డి సీతారామయ్య, శ్రీనివాసరాజు, కట్టా రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్‌లో :సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం టిడిపి నూజివీడు నియోజకవర్గ కార్యాలయంలో టిడిపి నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, నూజివీడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు బొడ్డు వేణుగోపాలరావు, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి సూర్యచంద్రరావు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి తెలపండి రాజశేఖర్, నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, ముసునూరు మండల పార్టీ అధ్యక్షులు దేవి దేవినేని డైలా రామ్ ,ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు, ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు జలసాని గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో : మండలంలోని ఆటపాక గ్రామపంచాయతీ జానుపేట జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు జగ్జీవన్‌రామ్ అన్నారు.

పాలకొల్లులో : భారతదేశ మాజీ ఉపప్రధాని, మహెూన్నత నేత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక గాంధీ బొమ్మలు సెంటర్లో ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. యడ్ల తాతాజీ, చెల్లెం ఆనంద ప్రకాష్ ఖండవల్లి వాసు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతలపూడిలో : బాబు జగజ్జీవన్ రామ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల గురవయ్య, తొర్లపాటి బాబు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలో అనేక సంస్కరణలు, చట్టాలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వివాదాల, కనీస వేతనాల, భవిష్య నిధి, లాంటి చట్టంతోపాటు ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్లైన్స్ స్థాపన, రైల్వే జోన్లు, రైల్వే బోర్డులు ఏర్పాటు జగజ్జీవన్ రామ్ కృషి ఫలితంగా సిద్ధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు దొంత కృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో : సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి, దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ చిరస్మణీయుడని చింతలపూడి శాసన సభ్యులు వి.ఆర్. ఎలిజా అన్నారు.బుధవారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం స్థానిక చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.వైసీపీ పట్టణ అధ్యక్షులు పి పి.ఎన్.చంద్ర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలిజా ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం 6 వ వార్డు కౌన్సిలర్ నేకూరి కిషోర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాలు వద్ద ఉన్న బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి,ఏలూరు రోడ్ ఈ సేవా కేంద్రం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి , వైస్ చైర్మన్ లు ముప్పిడి వీరాంజనేయులు ,కంచర్ల వాసవీ రత్నం,చింతలపూడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాతకుంట్ల రవికుమార్ , షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్ , వైసీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ పి. గిరిబాబు,స్థానిక వైసీపీ నాయకులు బత్తిన చిన్నా,పాములపర్తి శ్రీనివాస్ ,గెద్దాడ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో : ఉంగుటూరు మండలం గోపీనాథ పట్నంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ ఆవిష్కరించారు. ౦. విగ్ర దాత ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీ లక్ష్మీ సుబ్బారావు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుత్స కాయల విష్ణుమూర్తి, జడ్పిటిసి సభ్యురాలు జయలక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగారావు, మండలంలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గణపవరంలో: స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం గణపవరం మండలం కముట్లపాలెం గ్రామంలో స్థానిక యువత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కెవిపియస్ మండల కార్యదర్శి చిన్నం చిన నాగేశ్వరరావు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొడమంచి చిన్న వెంకటరావు, ప్రసాద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో : కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ అని ప్రధానోపాధ్యాయులు మాటూరి చక్రధర్ అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల చింతలపూడి నందు ప్రధానోపాధ్యాయులు మాటూరి చక్రధర్ రావు అధ్యక్షతన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అతి సామాన్యుడిగా పుట్టి అసామాన్యుడిగా ఎదిగిన బహు ప్రజ్ఞాశీలి జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. కుల వివక్షతకు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసిన అలుపెరగని యోగ్యుడు, అనితర సాధ్యుడు అని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు విజయానంద్ మాట్లాడుతూ స్వతంత్ర భారత తొలి కార్మిక శాఖ మంత్రిగా, సమాచార, రవాణా, ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉపప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు అందించారని అందుకే ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్" గా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగపాలెంలో : బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని లింగపాలెం మండలంలో ఘనంగా జరిపారు. మండల కేంద్రమైన లింగపాలెంలో గృహ నిర్మాణశాఖ డిఇ రంగారావు, స్థానిక సర్పంచ్ తగరం హేమలత, దళిత నాయకుడు అసిలేటి జయరాజు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మాజీగూడెం, రంగాపురంలలో ఈయన జయంతి వేడుకలను నిర్వహించారు. ములగలంపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ విగ్రహ ఆవిష్కరణ జరిగింది. మండలంలో ఈయన జయంతిలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చాట్రాయిలో: నూజివీడు నియోజకవర్గం లోని లక్షలాది మంది ఓటర్లలో దళితులు బలహీన వర్గాలలో ఎమ్మెల్యే సీటుకు పోటీ చేయడానికి నేటికీ ప్రధాన పార్టీలకు అభ్యర్థులే లేరా......? సామాజిక న్యాయం ఎక్కడ....? అంటూ సామాజిక చైతన్య వేదిక నాయకులు సామాజిక కార్యకర్త యివి శ్రీనివాసరావు ప్రశ్నించారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చాట్రాయి మండలం చిన్నంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము ఆనందం అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నూజివీడు నియోజకవర్గంలో స్థానికంగా పుట్టి పెరిగిన జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ,దళితులలో 80కిపైగా గ్రామాలలో 2లక్షల 30వేల ఓటర్ల లో ప్రధాన రాజకీయ పార్టీ లలో ఎంఎల్ ఎ అభ్యర్థులుగా పోటీచేయడానికి అర్హత కలిగిన ఇద్దరు వ్యక్తులు కూడా లేకుండా పోయారంటే పాలకవర్గ పార్టీల నేతల మాటలు కోటలు దాటుతున్న చేతలు గడప దాటడం లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. సభాధ్యక్షులు కెవిపిఎస్ మండల కార్యదర్శి కొమ్ము ఆనందం మాట్లాడుతూ దళితులు, బలహీన వర్గాల వారు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.వాడ వాడలా వున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని నిలదీద్దాం అన్నారు. జగ్జీవన్ రామ్ పుట్టినరోజు నాడే పుట్టిన కొమ్ము జోనాదన్ కు సభలో నే పుట్టినరోజు వేడుక నిర్వహించారు.

పోలవరం నియోజకవర్గంలో బీజేపీఅభ్యర్థి పోటీ

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి బలోపేతానికి గ్రామస్థాయిలో బూత్ కమిటీలు ఏర్పాటు అత్యంత ముఖ్యమని రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి , జోనల్ ప్రతినిధి శివ నారాయణ అన్నారు. బుధవారం జీలుగుమిల్లిలో పోలవరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ చాట్రాతి ప్రసాద్ పామాయిల్ తోటలో ఏర్పాటు చేసిన బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ జనసేన పొత్తులతో రాష్ట్రంలోనే అన్ని స్థానాలలో పోటీకి నిలబెడతామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంతా కేంద్ర ప్రభుత్వమే చేపడుతుందన్నారు. పోలవరం నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థిని బరిలోకి దించుతామన్నారు. వైసిపి, టిడిపి పార్టీల కు దీటుగా పనిచేస్తామన్నారు. బూత్ కమిటీలు ఏర్పాటుతో పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పోలవరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గా నియమితులైన చాట్రాతి ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు కే సుధాకర్ కృష్ణ, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు నిర్మల కిషోర్, జిల్లా ఇన్చార్జి మాలకొండయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కో కన్వీనర్ బోరాగం వెంకటలక్ష్మి, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కరిబండ నాగరాజు, నాయకులు జి సత్యనారాయణ, రేపాక గోపాలం, రాము, మధు, 7 మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అణగారిన వర్గాల గొంతుక బాబూ జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర - ఆలమూరు : అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలలో భాగంగా కొత్తపేట శాసనసభ్యులు ప్రభుత్వ విప్, చిర్ల జగ్గిరెడ్డి, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాండ్ర నాగ మోహన్ రెడ్డి, తాడి మెహర్ ఆదిత్య రెడ్డిల చొరవతో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జగ్జీవన్ రామ్ శిలావిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్, చెముడులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, గ్రామ అరుంధతి యువజన సంఘం ప్రెసిడెంట్ లంక కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ తాతపూడి రమేష్, సంఘ పెద్దలు చాపల రవిరాజు, లంక బాలకృష్ణ, చాపల బాలకృష్ణ, తాతపూడి లక్ష్మణరావు, లంక రాజు, చాపల వీర్రాజు, చాపల ఆశీర్వాదం, సత్తల చాలా బంద్ రాజు గ్రామ నాయకులు యువత, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో: స్వాతంత్ర్య సమర యోధులు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం కాకినాడ లేడీస్ క్లబ్ సెంటరులోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పి అమ్మాజీ, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జెడ్పీ సీఈవో ఎన్‌వివి సత్యనారాయణ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, అడిషనల్ ఎస్పి శ్రీనివాస్, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి డిఎస్ సునీత, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులు పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, అదనపు ఎస్పీ, మాల కార్పొరేషన్ చైర్ పర్సన్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కేక్ కట్ చేసారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు దోకుబుర్ర భద్రం, డాక్టర్ ఎం. పవన్ కుమార్, గంగవంసల త్రినాథ్ దేవ్, పిల్లి జ్యోతి, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె రంగలక్ష్మీదేవి, కాకినాడ అర్బన్ తహసీల్దార్ సీతాపతిరావు వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో : మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర ప్రభుత్వంలో అనేక మంత్రిత్వ శాఖలు నిర్వహించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఎంతో కృషి చేసిన గొప్ప పరిపాలనాదక్షుడు, స్వాతంత్ర సమరయోధుడు, అయిదు దశాబ్దాల పైచిలుకు పార్లమెంట్ సభ్యునిగా రికార్డులు తన సొంతం చేసుకున్న స్ఫూర్తి ప్రదాత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ కొనియాడారు. కాకినాడలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడిమల్ల చెరియన్ ఆధ్వర్యంలో లేడీస్ క్లబ్ కూడలిలో ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి వారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ అసెంబ్లీ కన్వీనర్ గట్టి సత్యనారాయణ సహా కన్వీనర్ కొక్కిలిగడ్డ గంగరాజు, ఏడిద కృష్ణ, గంగవంశం త్రినాథ్ దేవ్, మచ్చ శివప్రసాద్, గుండోజు బాలాజీ రావు, బర్రె శ్రీను, అరిపిరాల శ్రీనివాస్ మూర్తి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం పడమర కండ్రిక గ్రామంలో సంఘ పెద్దలు, స్థానిక నాయకులు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళు లు అర్పించారు. తాతపూడి రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, తిరునాతి వెంకటేశ్వరరావులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నేటి యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కొమ్ము బాబురావు, మీరా సాహెబ్, తాతపూడి అబ్రహం, పెందుర్తి లావణ్య, తాతపూడి సుబాకర్, వంగ నల్ల శ్రీను, ప్రగడ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలులో : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయం అని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణా రెడ్డి అన్నారు. బలభద్రపురం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, 30 ఏళ్లపాటు కేంద్రమంత్రిగా దేశానికి ఉప ప్రధానిగా ఎన్నో పదవులు నిర్వహించి పలు వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బాయి రెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, దళిత నాయకులు పాల్గొన్నారు.

కరపలో : బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు పొన్నమండ శ్రీనివాస్ బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే స్వప్న బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ఎంఆర్పిఎస్ నాయకులు కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి స్టేషన్ ఏఎస్ఐ సూరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్, శేఖర్ శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో : నవ సమాజ నిర్మాణం కోసం పోరాడిన మహా వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సీపీఐ ఎమ్ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పలివెల వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన భారత దేశం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. దీనిలో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సీతానగరం సెంటర్ వరకు తీన్మార్ డబ్బులతో ర్యాలీ చేసి సీతానగరం సెంటర్ వరకూ వచ్చి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మనెల్లి వెంకట్రావు, మద్దాల కొండలరావు, న్యాయవాది కొప్పాక రాజారావు, మండల వ్యాప్తంగా ఉన్న పలువురు బాబూ జగ్జీవన్ రామ్ యూత్ పాల్గొన్నారు.

నిడదవోలులో: నవభారత సమాజ నిర్మాత సామాజిక సంస్కరణోద్యమ నేత బాబుజగ్జీవన్‌రామ్ అని పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. నిడదవోలు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆదేశానుసారం పట్టణ టిడిపి కార్యాలయంలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సత్యనారాయణ, బైపె రాజేశ్వరరావు, ఆకుతోట సతీష్ కుమార్,బండి వెంకటేశ్వరావు, కరీం, కోరాడరామదాసు, షాజహాన్, భీమడోలుకిరణ్ కుమార్, మహేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

చాగల్లులో :మండల కేంద్రం చాగల్లు గ్రామంలో బుధవారం అరుంధతి పేటలో ఉన్న మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎ. అరుణ కుమారి బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గుమ్మాపు జాన, మండల ఎస్సీ సెల్ నాయకులు, బొనిగే రాంబాబు, నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ ఇన్‌చార్జి గెడ్డం సాయిబాబా, పీసీసీ డెలిగేట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ చౌదరి స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మండలం లోని ఊనగట్ల గ్రామంలోఅరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

రాజమహేంద్రవరంలో: డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సుభాషిణి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం డిఆర్ డిఎ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సుభాషిణి మాట్లాడుతూ మహనీయులు చూపించిన ఆశయాల సాధన నిమిత్తం వారిని ఆదర్శంగా తీసుకొని మనమందరం ముందుకు వెళ్లాలని, అప్పుడే వారికి మనం అర్పించిన నిజమైన నివాళులు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు ఎం. సంపత్ కుమార్, వై. రాజబాబు, హేమంత్, ఏపీఎంలు శ్రీనివాస్ నాగేశ్వరరావు, రత్న బాబు, జిలాని, శ్యాం బాబు, గోపాలపురం ఇన్‌చార్జి ఏపిఎం సృజిని, అబ్బులు సీసీలు నాగార్జున, గోపి, రమేష్ బుల్లి రాజు, భూషణం, లక్ష్మీ ఆశా దేవి, హరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పశుసంవర్ధక కార్యాలయ ఆవరణలో : జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా.ఎస్.టి.జి.సత్యగోవింద్ అధ్యక్షతన జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప ప్రజాస్వామికవాది అన్నారు. ఉప సంచాలకులు (ప.సం. శాఖ), రాజమహేంద్ర వరం, డాక్టర్ కె. సత్యనారాయణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ అంటరాని తనానికి వ్యతిరేక పోరాటం చేసి ప్రజలను సంఘటితం చేసి, సమానత్వ ప్రాతిపదికన అఖిల భారత అణగారిన వర్గాల కూటమిని నిర్వహించారని అన్నారు. ఉప సంచాలకులు (ప.సం. శాఖ), కొవ్వూరు డాక్టర్ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్‌చదువుకునే పాఠశాలలో జరిగిన కుల వివక్ష పై పోరాటం జరిపిన సంఘటన వివరించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సిబ్బంది డా.టి.ఎస్.రమేష్ చంద్ర, డా.ఎస్.రూపకళ, ఎం.రాంబాబు, కుమారి, శ్రీరాములు మొదలగు వారు బాబూజీ సేవలను కొనియాడారు.

జాంపేటలో : జాంపేట చర్చిపేటలో జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కలెక్టర్ డాక్టర్ మాధవి లత , ఎంపి భరత్ రామ్, జేసీ, మునిసిపల్ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు, అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే. మాధవీలత మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యమని అన్నారు. పార్లమెంట్ సభ్యులు మార్గని భరత్ రామ్ మాట్లాడుతూ, నేడు మనం ఈ స్థాయిలో ఉన్నామంటే కారణం అంబేద్కర్,జగ్జీవన్ రామ్ లు తీసుకువచ్చిన సంస్కరణ లే ప్రధాన కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, జేసి ఎన్ తేజ్ భరత్, ఇతర నాయకు లు ప్రసంగించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జీ. జనార్ధన రావు, ఎస్సీ ఎస్టీ నాయకులు టి. రాజేంద్ర ప్రసాద్, కోరుకొండ చిరంజీవి, డి. ఏసురత్నం, ఎన్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రుడా కార్యాలయంలో :మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని రుడా వైస్-చైర్మన్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ లోని రుడా కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి రుడా వైస్-చైర్మన్ దినేష్ కుమార్, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రుడా సెక్రటరీ జి. శైలజవల్లి, రుడా ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

14వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో :తాడితోట మహాత్మా గాంధీ హోల్‌సేల్ క్లాత్ మార్కెట్లో బుధవారం జరిగింది. ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈతలపాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ దేశ చరిత్రలో గొప్ప దార్శనికునిగా, అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన యోధుడుగా బాబు జగ్జీవన్‌రామ్‌స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కొనియాడారు. కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ జీవిత విశేషాలు, రాజకీయ నేపథ్యం పై ప్రసంగించారు. అనంతరం 250 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, తెలుగు మహిళ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో : దేవరపల్లి మండలంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉన్న డాక్టర్ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. విగ్రహానికి గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీర కుమారి, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పిటిసి పొట్టి స్వర్ణలత, మాజీ ఎంపీటీసీ కడిమి రాజు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. దేవరపల్లిలోని బాబు జగ్జీవన్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన వెంట టిడిపి మండల మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు గద్దె సుబ్రమణ్యం, నందిగం పులిరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు కే శ్రీనివాస్ ఎం ఆదియ తదితరులు పాల్గొన్నారు దేవరపల్లి మండలంలో ఎర్నగూడెం దుద్దుకూరు యాదవోలు తదితర గ్రామాల్లో జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ నాయకులు డి సువర్ణ రాజు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడ కట్నం గణేష్ పి నాని సతీష్ సాంబ శ్రీనివాస్ కంబాల సత్తిబాబు జనసైనికులు తదితరులు పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.

గోకవరంలో : డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు మండలంలో పలుచోట్ల పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం గోకవరం స్థానిక టానా సెంటరు సమీపంలోని బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ భవనం వద్ద గోకవరం మండల ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ పెరవలి పందు మాదిగ ఆధ్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు గడ్డం అనిల్ మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ,బాతు ఆనంద్ , పెరవల్ శ్యామల రావు చింతటి అప్పారావు,మోర్త చిట్టిబాబు చీకట్లో వెంకటేశు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తదుపరి జీవన్ కాలనీ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం కామరాజు పేట, వెదురుపాక అచ్యుతాపురం, రంప ఎర్రంపాలెం తంటికొండ గ్రామంలో కూడా ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గోకవరం మండల ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ పెరవలి పందు మాదిగ మాట్లాడారు. ఈ వేడుకల్లో తంటికొండ గ్రామ కమిటీనుండి పులుగుర్తి అనిల్ దూలపల్లి పందు, వెదురుపాక గ్రామ కమిటీ నుండి కొమ్మర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో :భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర హెూం మంత్రి డాక్టర్ తానేటి వనిత అ న్నారు. బుధవారం డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయం తి వేడుకల్లో భాగంగా కొవ్వూ రు క్యాంప్ కార్యాల యంలో, కొవ్వూరు టౌన్ హర్షిత లాడ్జ్ వద్ద, కొవ్వూరు టౌన్ 3వలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం చిత్ర పటాలకు, విగ్రహాలకు మంత్రి వనిత పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉత్తమ పార్లమెం టేరియన్ గా 30 ఏళ్లపాటు కేం ద్రమంత్రిగా దేశానికి ఉప ప్రధా నిగా ఎన్నో పదవులు నిర్వహిం చి పలు వ్యవస్థలలో అనేక సం స్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన చూపిన బాటలో నేటి యువత ముందుకు సాగా లని సూచించారు.

అంబాజీపేటలో : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ 115వ జయంతి ఉత్సవములు ఘనంగా జరిగాయి. కె పెదపూడి గ్రామం నందేపువారి పాలెంలో జగజ్జీవన్ పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలకు ఫస్ట్ క్లాస్ వచ్చిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కె పెదపూడి పంచాయతీ వద్ద బాబు జగ్జీవన్ రామ్ యువజన నాయకులు, పెదపూడి శ్రీనివాసరావు, పెచ్చెట్టి హరిబాబుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అంబాజీపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శీను రాజు, గూడాల ఫణి ఆధ్వర్యంలో అంబాజీపేట ఎంపీడీవో ఆఫీస్ వద్ద గల డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అంబాజీపేట బస్టాండ్ వద్ద బాబు జగ్జీవన్ యువజన సంఘం మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వ్యాపారి దివస్' తాజా ఎడిషన్‌ను ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్

విశాలాంధ్ర-రాజమండ్రి: భారతదేశంలోని స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బి ప్లాట్‌ఫారమ్‌గా అయిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్, తన సభ్యులకు పొదుపు లాభాలను వేగవంతం చేసే లక్ష్యంతో కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ అయిన 'వ్యాపారి దివస్'ని నేడు ప్రారంభించామని ప్రకటించింది. ఏప్రిల్ 09, 2023వరకు లైవ్ అవుతోంది. ఈ క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ స్టోర్‌లు మరియు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ / మొబైల్ అప్లికేషన్‌లలో స్టేపుల్స్, పర్సనల్, హెూమ్ కేర్, ఫుడ్, పానీయాలతో సహా అనేక వర్గాలలో అద్భుతమైన డీల్‌లను అందిస్తుంది. 'టూటేగా ఫాయిదే కా రికార్డ్' అనే ట్యాగ్‌లైన్‌తో, డిస్కవరీ జోన్, వ్యాపారి దివాస్ స్పెషల్స్, బై వన్ గెట్ వన్ ఆఫర్, ఫ్లాష్ డీల్సుదితర అనేక ఆకర్షణీయమైన ఆఫర్‌లతో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. దీనితో పాటు మొదటిసారిగా, ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ యాప్ మరియు ఇన్-స్టోర్ కొనుగోళ్లు రెండింటిపై సభ్యులకు రూ.9,999 వరకు హామీ ఇవ్వబడిన క్యాష్‌బ్యాక్ ఉంటుంది.